# జనరల్ స్టడీస్

## ఇండియన్ ఎకానమీ

భారతదేశంలో మతపరమైన అసమానతలు – రకాలను పరిశీలిస్తే, ముఖ్యంగా జనాభా, లింగ నిష్పత్తి, స్త్రీ అంతస్తు, కుల, ఉపాధి, తలసరి వినియోగం, పేదరికం, అక్షరాస్యత, నిరుద్యోగపరమైన అంశాలు ఉంటాయి.

**జనాభాపరమైన అసమానతలు:**

**2001–11 మధ్య కాలంలో జనాభా వృద్ధిరేటు తీరు**

హిందువులు – 16.8%; ముస్లింలు – 24.6%

క్రైస్తవులు – 15.5%; సిక్కులు – 8.4%

బౌద్ధులు – 6.1%; జైనులు – 5.4%

★ 2001 – 11 మధ్య కాలంలో హిందూ జనాభాలో పెరుగుదలను నమోదైన రాష్ట్రాలు

1. ఉత్తర్ ప్రదేశ్ (24.6%)
2. ఝార్ఖండ్ (21.1%)
3. రాజస్థాన్ (10.8%)

★ 2001 – 11 మధ్య కాలంలో హిందూ జనాభాలో తగ్గుదల నమోదైన రాష్ట్రాలు

1. కేరళ (2.2%),
2. అరుణాచల్‌ప్రదేశ్ (5.8%)
3. రాజస్థాన్ (20.9%)

★ ప్రతికూల వృద్ధిరేటు ప్రదర్శించే రాష్ట్రాలు

1. లక్షద్వీప్ (–19.5%)
2. మిజోరాం (–4.5%)

★ 2001 – 11 మధ్య ముస్లిం జనాభా జాతీయ సగటు వృద్ధిరేటు (17.7%) దాటిన రాష్ట్రాలు

1. మిజోరాం (46.9%)
2. హరియాణా (45.7%)
3. చండీగఢ్ (44.7%)

★ 2001 – 11 మధ్య ముస్లిం జనాభా సగటు కంటే తక్కువగా ఉన్న రాష్ట్రం కేరళ (12.8%)

★ 2001 – 11 మధ్య కాలంలో క్రైస్తవ జనాభా 100% కంటే అధిక వృద్ధిరేటు నమోదైన రాష్ట్రాలు

1. బిహార్
2. అరుణాచల్‌ప్రదేశ్

★ ముస్లిం జనాభా అత్యధిక వృద్ధిరేటు ఉన్న రాష్ట్రం అసోం.

★ ముస్లింల సంఖ్య తగ్గిన ఏకైక రాష్ట్రం మణిపూర్.

★ మైనారిటీలు గ్రామీణ ప్రాంతాల్లో కంటే పట్టణ ప్రాంతాల్లో ఎక్కువ.

**నోట్:** గ్రామీణ జనాభా అధికంగా ఉన్న మతపరమైన మైనారిటీలు సిక్కులు. నగర జీవితం పట్ల అత్యధికంగా ఆసక్తి చూపించే ప్రజలు జైనులు.

**కుల – మతపరమైన అసమానతలు**

★ కులం అనేది హిందూ మతం ముఖ్య లక్షణం.

★ హిందూ మతంలో అనేక కులాలు, ఉప కులాలు ఉన్నాయి. కులంలో ఉన్నత, నిమ్న అనే సామాజిక స్థిరీకరణలు ఏర్పడ్డాయి.

★ కులం ప్రభావం ఇస్లాం మతం పైన కూడా పడటంవల్ల ఈ మతంలో సామాజిక అంతస్తులు వివిధ వర్గాలుగా ఏర్పడ్డాయి.

1. అశ్రాఫ్ – ఉన్నత లేదా ప్రభువుల వర్గం
2. అజ్లాబ్ – మధ్యస్థ స్థాయి
3. అర్జాల్స్ – ఇది నిమ్న లేదా అస్పృశ్య వర్గం

★ క్రైస్తవంలో కూడా సామాజికంగా రెడ్డి క్రిస్టియన్స్, మాల క్రిస్టియన్స్, తమిళ క్రిస్టియన్స్ అనే వర్గాలు ఏర్పడ్డాయి.

★ సిక్కు మతంలో 1. వ్యవసాయదారులు 2. వ్యవసాయేతర వర్గాలు 3. నిమ్న స్థాయిలు ఉన్నాయి.

★ పార్శీ, బౌద్ధం, జైనంలో ఇలాంటి అంతస్తుల భేదం లేదు.

**కుటుంబం**

★ హిందూ, ఇస్లాం, క్రైస్తవ మతాల్లో కుటుంబం పితృస్వామ్య రకానికి చెందింది. సిక్కులు, కేరళ ముస్లింలలో కుటుంబం మాతృస్వామ్య రకానికి చెందింది.

**రాజకీయాలు**

హిందువులు రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. మిగతా మతాలకు సంబంధించిన భాగస్వామ్యం తక్కువగానే ఉంది.

**స్త్రీ అంతస్తు – అసమానతలు**

అన్ని మతాల కంటే క్రైస్తవంలో స్త్రీకి పరిపూర్ణమైన స్వేచ్ఛను కల్పించారు. కాబట్టి ఇతర మతాలతో పోలిస్తే క్రైస్తవ స్త్రీలు అక్షరాస్యతలో, లింగ నిష్పత్తిరీత్యా ఆర్థికంగా, సాంఘికంగా, శాస్త్రసాంకేతికపరంగా, రాజకీయంగా మంచి స్థాయిలో ఉన్నారు. క్రైస్తవ స్త్రీలు ఎదుర్కొనే సమస్య విడాకులు.

★ హిందూ స్త్రీకి తొలి వేదకాలంలో స్వేచ్ఛ కల్పించినా మలి వేదకాలం నుంచి ఆంక్షలు ప్రారంభమయ్యాయి.

**హిందూ మతంలో స్త్రీల సమస్యలు**

1. ఆస్తి హక్కును చట్టం కల్పించినా వాస్తవికంగా అందుబాటులోకి రాకపోవడం.
2. బాల్య వివాహాలు ఇప్పటికీ కనిపిస్తుండటం.
3. వరకట్న సమస్య, వితంతు పునర్వివాహాలపై ఆంక్షలు, మరిన్ని సమస్యలు.

★ ముస్లిం సమాజంలో స్త్రీలకు మెహర్ (భరణం) రూపంలో సామాజిక భద్రత, ఆస్తి హక్కు, విడాకులు కోరే స్వేచ్ఛను, ప్రభుత్వ పదవులను పొందే స్వేచ్ఛను కల్పించారు.

★ ముస్లిం స్త్రీలు ఎదుర్కొనే సమస్యలు:

1. పర్దా పద్ధతి
2. తక్కువ సామాజిక అంతస్తు

★ సిక్కుల్లో మాతృస్వామిక వ్యవస్థ ఉన్నప్పటికీ వరకట్నం, వితంతు పునర్వివాహం నిషేధం, సతీ సహగమనం స్త్రీని వేధించే సమస్యలు ఉన్నాయి.

★ పార్శీ సమాజంలో బాల్య వివాహాలు, వరకట్నం, బహు భార్యత్వం ప్రధాన సమస్యలు.

www.eenadupratibha.net

**పేదరికపరమైన అసమానతలు**

1993 – 94, 2004 – 05, 2009 – 10, 2011 – 12 సంవత్సరాల్లో అన్ని మతాల్లో కంటే ముస్లింలలో పేదరికం అధికంగా ఉంది. అయితే, వీరిలో పేదరికం సగానికి సగం 1993 – 94లో 51.2 శాతం నుంచి 2011 – 12లో 25.4 శాతానికి తగ్గింది. ఇదే కాలంలో హిందువుల్లో 45.6 శాతం నుంచి 21.9 శాతానికి తగ్గింది. ముస్లింలలో కంటే హిందువుల్లో పేదరికం వేగంగా తగ్గింది.

**ఉపాధిపరమైన అసమానతలు: (1000 మందికి)**

| మతం | వ్యవసాయం | వ్యవసాయేతర | మొత్తం |
|---|---|---|---|
| హిందూ | 332 | 145 | 477 |
| ఇస్లాం | 217 | 249 | 463 |
| క్రైస్తవులు | 295 | 149 | 442 |
| సిక్కులు | 356 | 124 | 480 |
| ఇతరులు | 356 | 86 | 442 |
| **మొత్తం** | **319** | **115** | **474** |

★ 2009 – 10 దత్తాంశం ప్రకారం, 47.4% మంది వ్యక్తులు స్వయం ఉపాధి ద్వారా ఆదాయం పొందుతున్నారు. స్వయం ఉపాధి ద్వారా పొందే ఆదాయంలో సిక్కులు అత్యధికంగా వ్యవసాయం ద్వారా అధిక ఆదాయం (35.6%) పొందుతున్నారు. తర్వాతి స్థానంలో ఉన్నది హిందువులు (33.2%). గ్రామీణ ప్రాంతంలో శ్రామికులు అధికంగా ఉన్నారు (ముస్లింలు 40.7%, తర్వాత హిందువులు 40.5%).

**ప్రతి మత వర్గం వారి విస్తరణ, ఉపాధి ఆధారంగా ప్రతి 1000 మందికి పట్టణాల్లో**

| మతం | స్వయం ఉపాధి | క్రమమైన జీతం | రోజువారి కూలీలు | ఇతర మార్గాలు |
|---|---|---|---|---|
| హిందువులు | 333 | 412 | 130 | 125 |
| ముస్లింలు | 455 | 304 | 155 | 86 |
| క్రైస్తవులు | 221 | 128 | 180 | 171 |
| సిక్కులు | 361 | 357 | 140 | 142 |
| **ఇతరులు** | **348** | **412** | **116** | **123** |

★ పై దత్తాంశాన్ని విశ్లేషిస్తే పట్టణ ప్రాంత ప్రజల్లో అధిక శాతం క్రమమైన జీతం / భత్యం ద్వారా 39.7% ఆదాయం పొందుతుండగా స్వయం ఉపాధి ద్వారా 34.7% ఆదాయం పొందుతున్నారు.

1. స్వయం ఉపాధి ద్వారా అధిక ఆదాయం పొందుతున్న (పట్టణ ప్రాంత) వర్గం: ముస్లింలు (45.5%)
2. క్రమమైన జీతం / భత్యం ద్వారా ఆదాయం పొందుతున్న వారిలో క్రైస్తవులు: 42.8%, హిందువులు: 41.2%.

తలసరి వినియోగపరమైన అసమానతలు:

**(NSSO-68వ రౌండ్) రూపాయల్లో**

| | గ్రామీణ | పట్టణ | మొత్తం |
|---|---|---|---|
| హిందువులు | 888 | 1,797 | 1125 |
| ఇస్లాం | 833 | 1272 | 980 |
| క్రిస్టియన్లు | 1296 | 2053 | 1543 |
| సిక్కులు | 1498 | 2180 | 1659 |
| ఇతరులు | 880 | 2074 | 1402 |
| **మొత్తం** | **901** | **1733** | **1128** |

★ వివిధ మత వర్గాల్లో నెలవారీ తలసరి వినియోగ వ్యయం (MPCE) ద్వారా పేదరిక స్థాయిలను అంచనా వేయవచ్చు.

★ అన్ని మతాల సరాసరి నెలవారీ వ్యయం + గ్రామీణ + పట్టణ ప్రాంతాలు కలిపి రూ. 38 గా ఉంది.

★ గ్రామీణ ప్రాంతంలో రూ. 901, పట్టణ ప్రాంతాల్లో రూ. 1733 గా ఉంది.

★ దేశంలో గ్రామీణ + పట్టణ ప్రాంతాలు కలిపి ముస్లింలలో అతి తక్కువ వినియోగ వ్యయం ఉంది (రూ. 980 నెలకు), ఇది రోజుకి రూ. 32.66. గ్రామీణ ముస్లింల దినసరి సగటు వినియోగ వ్యయం రూ. 27.76. హిందువుల నెలసరి తలసరి వినియోగ వ్యయం రూ. 1,125 (దినసరి రూ. 37.5). ఇదే గ్రామీణ ప్రాంతాల్లో అయితే రూ. 888 (రూ. 29.6). పట్టణ ప్రాంతాల్లో 1,797 (రూ. 59.9)

★ అన్ని మత వర్గాల్లో సిక్కుల నెలవారీ తలసరి వినియోగ వ్యయం రూ. 1659 (రూ. 55.3), గ్రామీణ ప్రాంతంలో రూ. 1,498 (94.33), పట్టణ ప్రాంతంలో రూ. 2,180 (రూ. 72.66) ఉంది. ఇది ముస్లింల సగటు వినియోగ వ్యయం కంటే 59% ఎక్కువ.

నిరుద్యోగపరమైన అసమానతలు

★ NSSO 66వ రౌండ్ సర్వే ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో అత్యధిక నిరుద్యోగం క్రిస్టియన్లలో గ్రామీణ పురుషుల్లో 26%, గ్రామీణ మహిళల్లో 6%, మొత్తం గ్రామ ప్రాంతంలో 39% ఉంది.

2011 ప్రకారం భారతదేశంలో లింగ నిష్పత్తిపరమైన అసమానతలు

★ దేశ లింగ నిష్పత్తి – 1000 : 943

★ లింగ నిష్పత్తి అధికంగా ఉన్న మతం – క్రైస్తవ మతం (1023)

★ లింగ నిష్పత్తి అతి తక్కువగా ఉన్న మతం – సిక్కు (903)

★ హిందువులు, క్రైస్తవుల లింగ నిష్పత్తి అధికంగా ఉన్న రాష్ట్రం కేరళ.

| Population Trends For Major Religious Gropus in india (1951-2011) | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| Religious Groups | Population (%) 1951 | Population (%) 1961 | Population (%) 1971 | Population (%) 1981 | Population (%) 1991 | Population (%) 2001 | Population (%) 2011 |
| Hinduism | 84.10% | 83.45% | 82.73% | 82.30% | 81.53% | 80.46% | 79.80% |
| Islam | 9.80% | 10.69% | 11.21% | 11.75% | 12.61% | 13.43% | 14.23% |
| Christianity | 2.30% | 2.44% | 2.60% | 2.44% | 2.32% | 2.34% | 2.30% |
| Sikhism | 1.79% | 1.79% | 1.89% | 1.92% | 1.94% | 1.87% | 1.72% |
| Buddhism | 0.74% | 0.74% | 0.70% | 0.70% | 0.77% | 0.77% | 0.70% |
| Jainism | 0.46% | 0.46% | 0.48% | 0.47% | 0.40% | 0.41% | 0.37% |
| Zoroastrianism | 0.13% | 0.09% | 0.09% | 0.09% | 0.08% | 0.06% | N.A |
| other religions/ No religion | 0.43% | 0.43% | 0.41% | 0.42% | 0.44% | 0.72% | 0.90% |

| **మతం** | **జనాభాల వాటా** | **తెందూల్కర్ నిర్వచనం ప్రకారం దారిద్ర్య రేఖకు దిగువ ఉన్న జనాభా శాతం** | | | | **పేదరికంలో తగ్గుదల శాతం** | |
|---|---|---|---|---|---|---|---|
| | 2011-12 | 1993-94 | 2004-05 | 2009-10 | 2011-12 నుంచి 2014-15 | 1993-94 నుంచి 2011-12 | 2004-05 |
| క్రైస్తవులు | 2.2 | 38.5 | 24.5 | 20.5 | 16.4 | 14.0 | 8.1 |
| హిందువులు | 81.5 | 45.6 | 37.5 | 29.7 | 21.9 | 8.1 | 15.6 |
| ముస్లింలు | 13.6 | 51.2 | 43.6 | 35.4 | 25.4 | 7.6 | 18.2 |
| జైనులు | 0.3 | 10.5 | 4.6 | 1.5 | 3.3 | 5.9 | 1.3 |
| సిక్కులు | 1.6 | 19.6 | 18.9 | 12.5 | 5.9 | 0.7 | 13.0 |
| **మొత్తం** | **100.0** | **45.7** | **37.7** | **29.9** | **22.0** | **8.0** | **15.7** |

ఆధారం: Shariff (2006)

Social, Economic & Educational Status of Muslim Community of India

**రచయిత: దాసరి రాజేందర్**